
## బొమ్మరాసిపేట్‌లో త్రైత సిద్ధాంత భగవద్గీత



**శామీర్‌పేట, జూన్ 10, ప్రభాతవార్త** బొమ్మరాసిపేట్‌లో జరిగిన త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచార కార్యక్రమం త్రైత సిద్ధాంతం ప్రభోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేధిక పులివెందుల కమిటీ సభ్యుల వారి ఆధ్వర్యంలో జరిగింది. సోమవారం శామీర్‌పేట మండలంలోని బొమ్మరాసిపేట్ గ్రామంలో త్రిమత ఏకైక గురువు తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్సు అవార్డు గ్రహీత ఆచార్య ప్రభోదానంద యోగీశ్వరుల వారు రచించిన ఆధ్యాత్మిక త్రైత సిద్ధాంత గ్రంధాలను ప్రచారం చేశారు. జీవాత్మ,ఆత్మ, పరమాత్మ అను మూడు ఆత్మల వివరాలను తెలుసుకొనుట వల్ల మద్యాత్మ ఆరాధన తో ధర్మముల స్థాపన జరుగు తుందన్నారు. త్రైత సిద్ధాంతం -ప్రభోద సేవాసమితి ఇందూ జ్ఞాన వేధిక హైదరాబాద్ కమిటీ అధ్య క్షులు,సభ్యులు గిరి, శ్రీనివాసచారి, జనార్ధన్‌రావు, అమరేందర్, ప్రతాప్, విజయ, చిత్రభాను, లక్ష్మి, మంజుల, జ్యోత్స్న, నవ్యశ్రీ, మధు, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.



# రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
# వార్త

## ఇండియా జట్టు గెలుపుపట్ల హర్షం



**నందిగామ, జూన్ 10, ప్రభాతవార్త** భారత్-పాకిస్తాన్ మధ్య నేవ్వా నేనా అన్న రీతిలో ఉత్కంఠ భరి తంగా సాగిన ప్రపంచ వరల్డ్ కప్ టి 20 క్రికెట్ మ్యాచ్‌లో భారత్ క్రికెట్ జట్టు గెలుపొందడంపట్ల నందిగామ మండలానికి చెందిన క్రికెట్ అభిమానులు జిల్లెల్ల బాల్‌రెడ్డి వంకాయల రాంరెడ్డి విక్రమ్ శర్మ, తుమ్మల నరసింహులు యాదవ్ విక్టరీ స్పోర్ట్స్ క్లబ్ మేనేజర్ బి కృష్ణయాదవ్ ఆర్ రఘునందన్‌రెడ్డి యు శ్రీనివాస్ గుప్తా బి లింగం రంగాపూర్ నవపేట్ రాజశేఖర్ గౌడ్ తాటి గడ్డ తండా జటా వత్ లక్ష్మణ్ నాయక్ రంగాపూర్ జింకల శ్రీనివాస్ యాదవ్ సిడి తండా కారోబార్ జటావత్ శ్రీనునాయక్ తదితరులు హర్షం వ్యక్తం చేశారు.



ముస్సిపల్ కమిషనర్ల సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ గౌతమ్, పాల్గొన్న అదనపు కలెక్టర్ అభిషేక్ ఆగస్త్య, కమిషనర్లు

## వర్షాకాలంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి : కలెక్టర్

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూన్ 10, ప్రభాతవార్త**

వర్షాకాలంతో వచ్చె మూడు నెలలు ముస్సిపల్ కమిషనర్లు, అధికారులు అప్రమత్తంగ ఉండాలని మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ ఆదేశించారు. సోమవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని విసి మీటింగ్ హాల్‌లో కలెక్టర్ ముస్సిపల్ కమిషనర్లతో అదనపు కలెక్టర్ అభిషేక్ ఆగస్త్యతో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగ కలెక్టర్ గౌతమ్ మాట్లాడుతూ వర్షాకాలంలో ప్రజలు ఇబ్బందులు పడకుండ ఉండటానికి ముందస్తు ప్రణాళికలను సిద్దం చేసుకోవాలన్నారు. అత్యవసర బృందాలను అప్రమత్తం చేసి వరదల నివారణకు చర్యలు తీసుకోవాలన్నారు. మ్యాన్‌హోల్స్ వంటివి,కంట్రోల్ రూమ్, నాళాల పూడికతీత పనుల గురించి ముస్సిపల్ కమిషనర్లను అడిగి తెలుసు కున్నారు. డ్రైనేజీలు అంత క్లీన్‌గ ఉంచాలన్నారు. మ్యాన్‌హోల్స్, డ్రైనేజీ మూతలు తెరిచి ఉండకుండ చూడాలని, పనులు చేపడితే బ్యానర్లు ఏర్పాటు చేయాలని సూచించారు. చెరువులు ఉన్న చోట ఎఫ్‌టిఎల్ సరిహద్దులు ఏర్పాటు చేసి పిల్లర్స్ ఏర్పాటు చేసి పేయింట్ వేయాలన్నారు. వర్షాకాలంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఏర్పడకుండ చూడాలని కమిషనర్లను కలెక్టర్ గౌతమ్ ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అభిషేక్ ఆగస్త్య, ముస్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.

## విత్తన డీలర్ల షాపులపై టాస్క్‌ఫోర్సు తనిఖీలు



మూడుచింతలపల్లి మండలంలో విత్తన డీలర్స్ షాపులపై జిల్లా టాస్క్‌ఫోర్సు అధికారుల తనిఖీలు చేసిన దృశ్యం

**శామీర్‌పేట, జూన్ 10, ప్రభాతవార్త** మూడుచింతలపల్లి మండలంలోని వివిధ గ్రామాల్లో ఉన్న విత్తన డీలర్స్ షాపులపై జిల్లా టాస్క్‌ఫోర్సు అధికారులు తనిఖీలు చేశారు. సోమవారం మూడుచింతలపల్లి మండలంలోని వివిధ గ్రామాల్లో ఉన్న విత్తన డీలర్స్ షాపులపై జిల్లా టాస్క్‌ఫోర్సు అధికారులు తనిఖీలు నిర్వహించారు. మేడ్చల్ ఎడిఎ వెంకట్రామరెడ్డి మాట్లాడుతూ రైతులకు గడువు దాటిన విత్తన నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా టాస్క్‌ఫోర్సు టీమ్ మేడ్చల్ ఎడిఎ వెంకట్రామ్‌రెడ్డి హెచ్చరించారు. సోమవారం మూ డుచింతలపల్లి మండలంలోని వివిధ విత్తన డీలర్స్ షాపుల్లో జిల్లా టాస్క్‌ఫోర్సు అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగ ఏడిఎ వెంకట్రామరెడ్డి మాట్లాడుతూ డీలర్లు రైతులకు నాణ్యమైన విత్తనాలు విక్రయించి వెంటనే బిల్లులు ఇవ్వాలని డీలర్స్‌క సూచించారు. రైతులు పంట కాలం పూర్తి జరిగే వరకు బిల్లులను భద్రపర్చుకోవాలన్నారు. దీనిలో స్పెషల్ బ్రాంచ్ సిఐ యాదగిరి, సీడ్ సర్టిఫికేషన్ అధికారి మహేశ్, మండల వ్యవసాయ అధికారి కృష్ణవేణి, తదితరుల పాల్గొన్నారు.

## డీలర్లు లైసెన్సు,విత్తన వివరాలను బోర్డుపై ప్రదర్శించాలి

**జిల్లా వ్యసాయ అధికారి గోపాల్**

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ప్రభాతవార్త :** జిల్లాలో ఈ వానాకాలంలో పత్తి 2,63,500 ఎకరాలలలో సాగు అవుతుందని అచనా వేయడమైందని 2,63,500 ఎకరాల పత్తి సాగుబడికి 5,45,000 పత్తి విత్తనాల ప్యాకెట్లు అవసరమగును 4,23,316 ప్యాకెట్లు జిల్లా నిల్వ ఉండగా ,1,43,764 ప్యాకెట్లు విక్రయం జరిగిందని పత్తి విత్తనాలకు ఎటువంటి కొరత లేదని ,విత్తన ఢీలర్ల వద్ద ప్రస్తుతం సరిపడా స్టాక్ ఉందని,రైతులు ఎవరు కూడా ఆందోళన చెందవలసిన అవసరం లేదని జిల్లా వ్యసాయ అధికారి గోపాల్ ఓ ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...డీలర్లు తమ లైసెన్సు,విత్తన వివరాలను పాప్ ముందు బోర్డుపై ప్రదర్శించాలని ,విత్తనాల నిల్వలు ఏఏ కంపెనీ విత్తనాలు అందుబాటులో ఉన్నాయో వాటి ధరల పట్టికను ప్రతి రోజు బోర్డుపై ప్రదర్శించాలన్నారు.కొన్ని రకాల విత్తనాలు అధిక దిగుబాడులు ఇస్తాయని రైతులు అపోహ పడుతున్నారు.కానీ అందులో ఏ మాత్రం వాస్తవం లేదు.ఎందుకంటే పత్తిలో హైబ్రిడ్ విత్తన రకాలన్ని ఒకే తరహా దిగుబడులు ఇస్తాయని కావున కొనుగోళ్ల కోసం పోటి పడాల్సిన అవసరం లేదు.బిజి 11 రకం ఏ కంపెనీదైనను తగిన సమయంలో సరియైన యాజమాన్య పద్ధతిలో విత్తుకోవటం,కలుపు నివారించుకోవటం, చీడపీడలు ఆశించకుండా తగిన మందలను పిచికారి చేయటం వంటివి పాటిస్తేనే అధిక దిగుబడి వస్తున్నదని తెలిపారు.రైతుల అపోహ చెందకుండా బిగ్ 11 రకం ఏ కంపెనీ దైనను సాగు చేసుకోవలసిందిగా కోరారు.

## డీఎస్‌పి చిహ్నాంను గుర్తించాలి

**జిల్లెడు చౌదరిగూడ, జూన్ 10,(ప్రభాతవార్త):** తెలంగాణ ప్రభుత్వం ధర్మ సమాజ్ పార్టీ రూపొందించిన చిహ్నన్ని గుర్తించాలని ఆ పార్టీ నాయకుడు బిక్షపతి అన్నారు. సోమవారం జిల్లెడు చౌదరిగూడ మండల కేంద్రంలోని తహసీల్దారు జగదీశ్వర్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. రాష్ట్రంలోని ప్రజల ఆకాంక్ష మేరకు రూపొందించిన చిన్నాంన్ని గుర్తించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో డీఎస్‌పి మండల కన్వీనర్ గిరి, జిల్లా నాయకుడు శ్రీను, మండల నాయకులు నర్సింహా, కేశవులు తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ పనులపై సత్వర చర్యలు

### కలెక్టర్ నారాయణరెడ్డి ఆదేశాలు

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ప్రభాతవార్త :** శాఖల వారిగా పెండింగ్‌లో ఉన్న వివిధ పనులు పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి ఆదేశించారు. సోమవారం ప్రజావాణిలో భాగంగా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్‌తో కలిసి ప్రజల నుండి (96) దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా అధికారుల నుద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ వివిధ శాఖల్లో జరుగుతున్న పనులను అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి పనులు పూర్తి అయ్యేలా చూడాలన్నారు.ఈనెల12 నుండి పాఠశాలలు ప్రారంభకానున్న నేపథ్యంలో విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా మెరుగైన సౌకర్యాలు కల్పించాలని కలెక్టర్ తెలిపారు.పాఠశాలలు ప్రారంభమైన వెంటనే పాఠ్య, నోటు పుస్తకాలతో పాటు స్కూల్ యూనిఫామ్‌లు అందించాలని అధికారులకు సూచించారు. పాఠశాలల మరమ్మత్తుల నిమిత్తం జిల్లాలో 50 కోట్లు మంజూరు చేశామని తెలిపారు.బడిబాటలో భాగంగా పెద్ద మొత్తంలో బడిఈడు పిల్లలను పాఠశాలల్లో చేర్పించుందుకు చర్యలు తీసుకోవాలని అదేవిధంగా బడిబాట కార్యక్రమంలో మహిళా సంఘాలు భాగస్వాములు అయ్యేలా అధికారులు చొరవ చూపాలని కలెక్టర్ సూచించారు.జిల్లాలోని పాఠశాలలు, వసతి గృహాల్లో మౌలిక సదుపాయాలతో పాటు మంచినీరు,పారిశుధ్యంపై సమీక్షలు నిర్వహించి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.వసతి గృహాల్లో ఏమైనా మరమ్మత్తులు ఉంటే చేపట్టాలని కలెక్టర్ తెలిపారు.

**అటెండెన్స్ యాప్‌లో హాజరు తప్పనిసరి**

ప్రభుత్వ ఉద్యోగులందరూ అటెండెన్స్ యాప్‌లో తమ హాజరును తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. హాజరు నమోదులో ఎలాంటి నిర్లక్ష్యం వహించకూడదని ఆయన తెలిపారు.

**నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు**

జిల్లాలో ఎరువులు,విత్తనాలు రైతులకు అందుబాటులో ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఎరువులు విత్తనాలను ప్రభుత్వ నిర్ధేశించిన ధరకు మాత్రమే విక్రయించేలా చూడాలని సంబంధిత అధికారులకు సూచించారు. నకిలీ విత్తనాలు విక్రయిసునతన్న వారిపై దృష్టి సారించాలని కలెక్టర్ తెలిపారు.ప్రస్తుత సీజన్‌లో ఎలాంటి పంటలు వేసుకోవాలని అని దానిపై ఉద్యానవన, వ్యవసాయశాఖ అధికారులు రైతులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ తెలిపారు.

**సిఎంఆర్‌పై దృష్టి సారించాలి : కలెక్టర్**

జిల్లాలో మిల్లర్లకు నిర్ధేశించిన లక్ష్యాలను అనుగుణంగా సిఎంఆర్‌కు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.మిల్లర్ల సామర్థ్యాన్ని బట్టి సిఎంఆర్ వచ్చే విధంగా ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు.ప్రజావాణిలో వచ్చిన అర్జీలను సంబంధిత శాఖల అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి ప్రజాసమస్యలు తీర్చేందుకు కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు.



ప్రజావాణిలో దరఖాస్తులు స్వీకరిస్తున్న కలెక్టర్ నారాయణరెడ్డి

**ప్రజావాణికి జిల్లా అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలి**

అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్‌ప్రతి సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణికి జిల్లా అధికారులందరూ తప్పనిసరిగా హాజరుకావాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ తెలిపారు.జిల్లా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించడం లేదా అత్యవసరమైన పనులు ఉన్నట్లయితే జిల్లా కలెక్టర్‌కు సమాచారమిచ్చి అనుమతి తీసుకోవాలని ఆయన తెలిపారు.సమాచారం లేకుండా ప్రజావాణికి గైర్హాజర్ అయిన అధికారులకు షోకాజ్ నోటీసులు ఇవ్వడం జరుగుతుందని అన్నారు.ప్రజావాణిలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

### మేడ్చల్ జిల్లాలో ప్రజావాణికి 90 దరఖాస్తులు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూన్ 10, ప్రభాతవార్త**

మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ గౌతమ్ ప్రారంభించారు. సోమవారం ఉదయం కలెక్టరేట్‌లోని ప్రజావాణి హాల్‌లో ప్రజావాణి కార్యక్రమాన్ని ఎన్నికల కోడ్ ముగింపుతో తిరిగి కలెక్టర్ ప్రారంభించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి ధరఖాస్తులను, వినతులను,ఫిర్యాదులను కలెక్టర్ స్వీకరించారు. సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో 90ధరఖాస్తులు (ఆర్జీలు) అందినట్లు తెలిపారు. ఈ సందర్భంగ కలెక్టర్ గౌతమ్ మాట్లాడుతూ ప్రజల నుంచి వచ్చిన ధరఖాస్తులను త్వరగా పరిష్కరించటానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎప్పటి పిర్యాదులు అపుడే పరిష్కరించాలని సూచించారు. ప్రజావాణిలో వచ్చిన ధరఖాస్తులపై ప్రత్యేక దృష్టిని సారించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. పార్లమెంట్ ఎన్నికల తరువాత ఈ సోమవారం నుంచి ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రారంభించటంతో ప్రజలు పెద్ద ఎత్తున కలెక్టరేట్‌కు విచ్చేసి ధరఖాస్తులు అందజేశారు. మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, పలువురు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో పోర్టల్‌లో అప్లోడ్ చేసి, తదనంతరం పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు ఆదేశించారు. ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం రాష్ట్ర స్థాయిలో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా జిల్లాకు సంబంధించి ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు పంపించడం జరుగుతుందని, అధికారులు తక్షణమే స్పందిస్తూ వాటిని వెంట, వెంట పరిష్కరించాలని ఆదేశించారు. వినతులపై చేపట్టడం చర్యలను వివరిస్తూ ఆన్‌లైన్ పోర్టల్ లో అప్లోడ్ చేయాలని సూచించారు. ఒకవేళ వినతులు పరిష్కారం కానట్లయితే, అందుకు గల కారణాలను స్పష్టంగా పేర్కొనాలని సూచించారు. ప్రజావాణి రిజిస్టర్ నిర్వహించాలని సూచించారు. రిజిస్టర్‌లో నమోదు చేయడం ద్వారా ఎన్ని ఫిర్యాదులు వచ్చాయి వాటిలో ఎన్ని పరిష్కరించడం జరిగిందని, ఎన్ని పెండింగ్‌లో ఉన్నాయని తెలుస్తుందని తెలిపారు.ప్రజావాణి వచ్చేటప్పుడు రిజిస్టర్ తీసుకుని రావాలని తెలిపారు. ప్రతి సోమవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి ఉదయం 10:30 గంటలకు జిల్లా అధికారులు, మండల అధికారులు, ముస్సిపల్ అధికారులందరు రావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



ప్రజావాణిలో ఫిర్యాదులను స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ కె.శశాంక, తదితరులు

### ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి : కలెక్టర్ శశాంక

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదరాబాద్, జూన్ 10 ప్రభాతవార్త :** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కె.శశాంక అధికారులకు సూచించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి(79) ఫిర్యాదులు అందాయి. పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఎన్నికల కోడ్ అమలులో ఉండడంతో తాత్కాలికంగా వాయిదా వేసిన ప్రజావాణిని జిల్లా కలెక్టర్ కె.శశాంక సోమవారం నుంచి మళ్లీ పునరుద్ధరింపజేశారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ శశాంకతో పాటు అదనపు కలెక్టర్ భూపాల్ రెడ్డి, డీఆర్‌వో సంగీతలకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. ఈ



మేడ్చల్ కలెక్టరేట్‌లో ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్న కలెక్టర్ గౌతమ్,పాల్గొన్న అదనపు కలెక్టర్

# వెలుగులోకి ధరణి పాపాలపుట్ట

### అవుట్‌సోర్సింగ్ సిబ్బంది ముగ్గురితోపాటు ఏడుగురు రియాల్టర్లు అరెస్ట్

### విచారణ కొనసాగిస్తున్న ఈవోడబ్ల్యూ డిసిసి ప్రసాద్

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదరాబాద్, జూన్ 10 ప్రభాతవార్త :** రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌లో గత ప్రభుత్వ హయాంలో ధరణిలో జరిగిన భూ ఆక్రమణలపై కాంగ్రెస్ ప్రభుత్వం విచారణ వేగవంతం చేస్తోంది. గతంలో కలెక్టరేట్‌లోని ధరణీ పోర్టల్ విభాగంలో పనిచేసిన ముగ్గురు అవుట్‌సోర్సింగ్స్ ఉద్యోగులతో పాటు మరో ఏడు మందిపై సైబరాబాద్ పోలీసులు కేసు నమోదు చేసి అరెస్ట్ చేశారు. మరికొంతమందిని ఇప్పటికే పలు కేసుల్లో అరెస్ట్‌చేసి రిమాండ్‌కు పంపించారు.కొంతమంది రెవెన్యూ విభాగంలో పనిచేస్తున్న అధికారుల అండదండలతో, మరికొంత మంది అధికార పార్టీ రాజకీయ నాయకుల వత్తిళ్లు, రియల్టర్లు కలిసి భూ ఆక్రమణలకు భారీగా శ్రీకారం చుట్టిన సంగతి గతంలో బహిరంగంగా ప్రచారం కూడా కొనసాగింది. గత 5 మాసాల క్రితం రంగారెడ్డి జిల్లా కార్యాలయంలో జరిగిన భూ ఆక్రమాలు, అవినీతిపై రాచకొండ పోలీసులతో పాటు పలు పోలీసు శాఖలకు చెందిన అధికారులు విచారణ జరిపి రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌రేట్ కార్యాలయంలో జరిగిన భూ అక్రమాలపై స్థానిక ఆదిభట్ల పోలీస్ స్టేషన్‌లో కేసులు నమోదు చేయడం జరిగింది.ప్రభుత్వ భూములు, సిలింగ్ భూములు, గైరాన్ భూములను ధరణీలో పట్టాలుగా మారుస్తూ వందలాది ఎకరాలను స్వాధీనం చేసుకుని పట్టాలుగా మార్చుకున్నారు. ఈ భూ అక్రమాల వెనుక రెవెన్యూ విభాగంలో కొంతమంది కలెక్టరేట్‌లో సంబంధిత అధికారులు దరణీలో పనిచేస్తున్న సిబ్బంది, ఆర్డీవోలు, ఎంమ్మార్వోలు, ఆర్ఐలు భారీగా భూ దందాల్లో పరోక్షంగా ప్రత్యేక్షంగా పాల్గొన్నారే విమర్శలు కూడా వెల్లువెత్తున్నాయి. ఇబ్రహింపట్నం, మహేశ్వరం, రాజేంద్రనగర్,షాద్‌నగర్, డివిజన్ పరిధిలో భారీగా భూ అక్రమాలు జరగడంతో కోట్లాది రూపాయలు చేతులు మారాయనే ఆరోపణలున్నాయి. స్థానికంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో నాటి ప్రజాప్రతినిధులు, అధికారుల రియల్టర్ల అండదండలతోని ఈ అవినీతి ఆక్రమాలు కొనసాగాయని, ఇప్పుడు జరుగుతున్న విచారణలో ఒక్కొక్కటి బహిర్గతమవుతున్నాయి. రంగారెడ్డి జిల్లా పరిధిలోని సైబరాబాద్ కమీషనరేట్‌కు అతిసమీపంలో ఉన్న మణికొండ పోకాలవాడ సమీపంలో ఐదెకరాల ప్రభుత్వ భూమిని జిల్లా కలెక్టరేట్‌లో ధరణీ సిబ్బందితో రూ.3కోట్లు లంచం నిర్ణయించుకుని ప్రభుత్వ భూమిలో దరణీలో పట్టా భూమిగా మార్చిన రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌లో పనిచేస్తున్న ముగ్గురు ఉద్యోగులతో పాటు మరో ఏడు మంది రియల్టర్లను అరెస్ట్ చేసి సైబరాబాద్ పోలీసులు రిమాండ్‌కు తరలించారు. ఈ కేసును ఆర్థిక నేరాల విభాగం(ఈఓడబ్ల్యూ) డిసిసి ప్రసాద్ పర్యవేక్షిస్తున్నారు. అప్పటి కలెక్టర్ హరీశ్‌కు నోటీసులు పంపడానికి శ్రీకారం చుట్టారు.



రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం

## నీట్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచన విద్యార్థులకు అభినందన

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ప్రభాతవార్త :** జాతీయస్థాయి నీట్ పరీక్షలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి అభినందించారు. వికారాబాద్ జిల్లా మైనార్టీ గురుకుల పాఠశాల,కళాశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు జాతీయ స్థాయిలో నిర్వహించిన నీట్-2024 పోటీ పరీక్షల్లో నలు గురు విద్యార్థులు ఉత్తమ ప్రతిభను సాధించారు.అందులో ఎండి ఫరార్, సయ్యద్ సోహెల్,సంతోష్ కుమార్,ఎండి ఫిర్దోస్‌లు ఉన్నారు.ఉత్తమ ప్రతిభ కనబరిచిన వీరిని సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి,జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్,మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి హనుమంత రావు,ఇంటర్మీడియట్ నోడల్ అధికారి శంకర్ నా యక్, కళాశాల ప్రిన్సిపాల్ పకీరా రాత్లవత్‌లు, సంతోషాన్ని వ్యక్తం చేస్తూ వారిని అభినందించి శాలువాలతో సన్మానించారు. 2023-24 విద్యా సంవత్సరానికి ఇంటర్ పరీక్షల్లో మొదటి,రెండవ సంవత్సరంలో రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధిం చిన మైనార్టీ బాలుర గురుకుల కళాశాల విద్యార్థులను జిల్లా కలెక్టర్ అభినందించారు.



నీట్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందిస్తున్న కలెక్టర్ నారాయణరెడ్డి,తదితరులు

## ప్రభుత్వ బడిలో నాణ్యమైన విద్య

**చౌడపూర్ జూన్10,ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన బడిబాట కార్యక్రమంలో భాగంగా చౌడపూర్ మండల కేంద్రంలో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. బడిబయట ఉన్న పిల్లలందరిని ప్రభుత్వ పాఠశాలలో చేర్పిం చాలని,ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఉచితంగా ఏకరూప దుస్తులు, పుస్తకాలు,నోటు పుస్తకాలు ,మధ్యాహ్నం భోజనం వంటి సౌకర్యాలను ప్రభు త్వం అందజేస్తుందని ,ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమా ణాలు ఉన్నాయని బడి ఈడు పిల్లలను పాఠశాలలో చేర్పించాలని మండల జడ్పిటిసి రాందాస్ నాయక్ తెలిపారు.ఈ కార్యక్రమలో జడ్పిహెచ్‌ఎస్ ప్రధానోపాధ్యాయులు తిమ్యా నాయక్,మండల సీనియర్ అసిస్టెంట్ లింగప్ప కొత్త అలివేలు,సాయిలమ్మ,పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



బడిబాట కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయులు,విద్యార్థులు



కొత్తపల్లి గ్రామంలో వైద్య శిబిరం నిర్వహిస్తున్న దృశ్యం

## క్షయ వ్యాధిని నివారిద్దాం

**చౌడపూర్ జూన్10,ప్రభాతవార్త :** చౌడపూర్ మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో క్షయవాది నివారణ కొరకు ఏసిఎఫ్ క్యాంపు నిర్వహించారు. పాల మూరు జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ కృష్ణ,టిబి నివారణ అధికారి డాక్టర్ రఫీక్ అదేశానుసారం నవాబు పేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్.నరేష్ చంద్ర ఆధ్వర్యంలో కొత్తపల్లి ఉప కేంద్రంలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు.క్షయ వ్యాధి అనుమానితులను గుర్తించేందుకు ,159 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు.క్షయ వ్యాధినిర్మూలించడానికి అనుమానితులు వైద్య పరీక్షలు చేయించుకోవాలని వైద్యులు తెలిపారు.వైద్య సిబ్బంది రాములు,శ్రీనివాసులు, శ్రీను,శరభలింగం,వినోద్, బాలరాజ్,రాజు,కృష్ణ,ఆశావర్కర్లు,పాల్గొన్నారు.

## పేదలకు చేయూత సిఎం సహాయనిధి : బండి రమేష్



లబ్ధిదారులకు చెక్కును అందజేస్తున్న బండి రమేష్

**కెపిహెచ్‌బి కాలనీ, జూన్ 10, ప్రభాతవార్త**

ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా నిరుపేదలకు చేయూత లభిస్తుందని కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ పేర్కొన్నారు. కూకట్‌పల్లి నియోజకవర్గం ఫతేనగర్ డివిజన్‌లోని రైల్వే ట్రాక్ వద్ద గల గుడిసెలలో నివసిస్తున్న సంగేపులా బక్కయ్య అనారోగ్యంతో బాధపడుతుండగా అతని కుమారుడు శ్రీకాంత్ కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావుని సంప్రదించారు. దీంతో ఆయన బండి రమేస్ ద్వారా వారిని నిమ్స్ హాస్పిటల్‌కు పంపించి ఎస్టిమేషన్ లెటర్ తెప్పించి ప్రభుత్వానికి అర్జీ పెట్టుకోగా వారికి ఒకలక్ష డైభై అయిదువేల రూపాయలు మంజూరు అయ్యాయి. అట్టి చెక్కును బాలానగర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బండి రమేష్, గొట్టి ముక్కల వెంకటేశ్వరరావులు సోమవారం బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ లక్ష్మయ్య, శ్రీకాంత్, లలితా తదితరులు పాల్గొన్నారు.

## కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌లకు అభినందనల వెల్లువ..



కిషన్‌రెడికి అభినందనలు తెలుపుతున్న బీజేపీ, జనసేన శ్రేణులు

**కెపిహెచ్‌బి కాలనీ, జూన్ 10, ప్రభాతవార్త**

సికింద్రాబాద్ లోక్‌సభ నుంచి ఎంపీగా గెలిచి కేంద్రంలో మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన గంగాపురం కిషన్‌రెడ్డిని, కరీంనగర్ లోక్‌సభ ఎంపీగా గెలిచి కేంద్రమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన బండి సంజయ్‌లను సోమవారం పలువురు బీజేపీ, జనసేన పార్టీ నాయకులు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా కూకట్‌పల్లి నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జి ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ ఢిల్లీలో కేంద్ర మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేసిన కిషన్‌రెడి, బండి సంజయ్‌లను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఇరువురికి కేంద్ర ప్రభుత్వం సముచిత స్థానం కల్పించిందని వారి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందని ప్రేమ్ కుమార్ ఆశాభావం వ్యక్తం చేశారు.

### జులై 5, 6 తేదీలలో భవన నిర్మాణ కార్మికుల మహాసభలు

**సైఫాబాద్, జూన్ 10 ప్రభాతవార్త:**

తెలంగాణ బిల్డింగ్ అండ్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) హైదరాబాద్ జిల్లా 3వ మహాసభలు జులై 5, 6 తేదీలలో నిర్వహిస్తున్నామని యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.ప్రవీణ్‌కుమార్ తెలిపారు. ఈ మేరకు సోమవారం యూనియన్ హైదరాబాద్ జిల్లా కమిటీ సమావేశం సత్యనారాయణరెడ్డి భవన్‌లో జరిగింది. ఈ సమావేశానికి చెట్టుకింద శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎం.ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రద్దు చేసిన 1996 భవన నిర్మాణ కార్మికుల చట్టం, 1979 అంతర్ రాష్ట్ర వలస కార్మికుల చట్టాలను అమలు చేయాలని, పెంచిన నిర్మాణ రంగంతో వాడే ముడీ సరుకుల ధరలను తగ్గించాలని, అసెంబ్లీలో రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన మోటారు సైకిల్ పథకాన్ని ప్రారంభించాలని, పెండింగ్‌లో ఉన్న క్లైముల నిధులు విడుదల చేయాలని, వెల్ఫేర్ బోర్డు నిధులను కార్మికుల సంక్షేమానికే వినియోగించాలని ఆయన డిమాండ్ చేశారు. ఎఐటియుసి హైదరాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి కమతం యాదగిరి మాట్లాడుతూ కార్మికుల అడ్డాలపై కనీస సౌకర్యాలు కల్పించాలని, కార్మికులకు ఉపాధి భద్రత కల్పించాలని, 60 సంవత్సరాలు నిండిన కార్మికులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో హైదరాబాద్ జిల్లా కమిటి సభ్యులు నాగరాజ్, హైమద్, ఎం.నరిసింహ, కాశయ్య, మహమ్మద్ షరీఫ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి కార్యాలయంలో వేడుకలు



కేక్ కట్ చేస్తున్న టిడిపి నేతలు

**ముషీరాబాద్, జూన్ 10, ప్రభాతవార్త:**

హిందూపురం శాసనసభ్యులు నటసింహ నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. లోయర్‌ట్యాంక్‌బండ్‌లోని టీడీపీ కార్యాలయంలో టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు పి.సాయిబాబా ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలలో భారీ కేక్ కట్ చేసి బాలకృష్ణకు శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ సందర్భంగా సాయిబాబా మాట్లాడుతూ బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పటల్‌కు చైర్మన్‌గా బాలకృష్ణ ఎంతోమంది క్యాన్సర్ బారిన పడిన సామాన్య పేదలకు చికిత్స అందించటం ద్వారా పునర్జన్మనిస్తున్నారని గుర్తుచేశారు. మూడు దశాబ్దాలకు పైగా సేవలు అందిస్తున్న బాలకృష్ణ అటు తెలుగు చలన చిత్ర పరిశ్రమలో వంద చిత్రాలకు పైగా నటించి, తనదంటూ ప్రత్యేకతను చాటుకున్నారని కొనియాడారు. హిందూపురం నుండి మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలిచి హ్యాట్రిక్ సాధించిన బాలకృష్ణ నిండు నూరేళ్లు ప్రజలకు సేవ చేస్తూ ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శులు నల్లెల్ల కిషోర్, బాలరాజ్‌గౌడ్, మేడిపల్లి శ్యాం, ఝాన్సీ, ప్రమీల, యాదగిరిరావు, పుప్పాల బాలకృష్ణ, కప్పకృష్ణగౌడ్, శ్రీనివాస్‌గౌడ్, కట్ట రాములు, భానుప్రకాష్, కిరణ్, చంద్రమోహన్, రామారావు, వెంకటేష్ చౌదరి, దీపక్, జైస్వాల్, విజయరాజు, యాదగిరి, జోగిందర్‌సింగ్ పాల్గొన్నారు.

### కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌కు అభినందనలు

**సైఫాబాద్, జూన్ 10 ప్రభాతవార్త:** కేంద్ర మంత్రులుగా జి.కిషన్‌రెడ్డి, బండి సంజయ్ ప్రమాణ స్వీకారం చేయడం పట్ల లోక్‌దళ్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు పి.వెంకటరాజేశ్వర్‌రావు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు వారికి ఆయన అభినందనలు తెలియజేశారు. కే ంద్ర మంత్రులుగా వారు తెలంగాణ ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం కృషి చేయాలని, తెలంగాణ రాష్ట్రానికి విభజన హామీలను రాబట్టడంలో తమ వంతు కృషి చేయాలని ఆయన కోరారు

### నరేంద్రమోడీ చిత్రపటానికి క్షీరాభిషేకం

**బేగంబజార్, జూన్10ప్రభాతవార్త:**

దేశ ప్రధాన మంత్రిగా నరేంద్రమోడి మూడవసారి ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా సోమవారం జాంబాగ్ డివిజన్ కార్పొరేటర్ రాకేష్‌జైస్వాల్ ఆద్వర్యంలో దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడి చిత్రపటానికి పాలాబిషేకం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలోనే భారత దేశాన్ని మరింత అభివృద్ధి చేస్తారన్నారు. ఈకార్యక్రమంలో బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పాఠశాల ప్రారంభమైంది...పరేషాన్ మొదలైంది

## -బేగంపేట ప్రధాన రోడ్డుపై నిల్చిపోయిన ట్రాఫిక్

**బేగంపేట జూన్ 10,ప్రభాతవార్త**


బేగంపేటలో ఓ ప్రయివేటు పాఠశాల నిర్వాకం వాహన దారులకు పరేషాన్ చేస్తుంది. ఆ పాఠశాల ప్రారంభమైందంటే చాలు ప్రధాన రోడ్డు జాం జాం గా మారి పోతుంది. దీంతో ఈ మార్గంలో రాకపోకలు సాగించే వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. బేగంపేట ప్రధాన రోడ్డుపై ఉండే ఓ పాఠశాల కు వచ్చే వాహనాలతో ఫతేనగర్ లింక్ రోడ్డు, పంజాగుట్టల నుంచి వచ్చే వాహన దారులకు నరకాన్ని చవిచూయిస్తుంది. ఈ పాఠశాలకు గతంలో ఉన్న ఎంట్రీ గేటు మయూరిమార్గ్ జంక్షన్ ఎదుట ఉండేది. అయితే కొద్ది నెలల క్రితం ఫతేనగర్ లింక్ రోడ్డు సమీపంలో ఉన్న ఆ పాఠశాల గేటు ను ఇన్ గేట్ గా మార్చి మయూరి జంక్షన్ ఎదురు అవుట్ గేట్ గా మార్చారు. దీంతో ఆ పాఠశాలకు వచ్చే వాహనాలతో ఉదయం, సాయంత్రం సమయాలలో ఈ ప్రాంతంలో వాహనాలు రోడ్డుపైన భారీ ఎత్తున నిల్చిపోవడంతో బేగంపేట ప్లై ఓవర్, ఫతేనగర్ లింక్ రోడ్లపై భారీ ఎత్తున ట్రాఫిక్ నిల్చిపోతుంది. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఆ పాఠశాలకు లోపల పార్కింగ్ ఉన్నా రోడ్డుపైన వాహనాలను నిలిపి వేయడంపై వాహనదారులు, స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. సోమవారం ఆ పాఠశాల ప్రారంభం కావడంతో ఈ ప్రాంతంలో మరోసారి ట్రాఫిక్ జాం అయింది. ఈ జాంలో ఇరుక్కు పోయిన అంబులెన్స్ ఆ ట్రాఫిక్ ను దాటి వెళ్లేందుకు 10 నిమిషాల సమయం పట్టింది. ఒక వైపు పంజాగుట్ట నుంచి వచ్చే బేగంపేట ప్లై ఓవర్ నుంచి వచ్చే వాహనాలు ఇక్కడికి కొద్ది దూరంలోనే దిగుతాయి. ఇదే సమయంలో ఫతేనగర్ లింక్ రోడ్డు నుంచి వచ్చే వాహనాలు కూడా ఇక్కడ కిందికి



బేగంపేట ప్రధాన రోడ్డుపైన నిల్చిపోయిన ట్రాఫిక్.

దిగుతాయి. ఈ ప్రాంతంలో వాహనాలు వేగంగా ఉంటాయి. ఒక్కసారిగా ఈ పాఠశాల ముందు ట్రాఫిక్ జాం ఉండటంతో సడెన్‌గా బ్రేకులు వేస్తే ఒక వాహనాన్ని మరో వాహనం ఢీ కొని ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. అసలే ఈ ప్రాంతం రెండు ప్లై ఓవర్లు కిందికి దిగే ప్రాంతం. గతంలో ఎన్నో ప్రమాదాలు సైతం ఇక్కడ చోటు చేసుకున్నాయి. ఇలాంటి ప్రాంతంలో పాఠశాలకు ఎంట్రీ గేటు ఇవ్వడం ఎంత వరకు కరెక్ట్ అంటూ వాహనదారులు ప్రశ్నిస్తున్నారు. పాఠశాలలో విశాలమైన పార్కింగ్ ఉన్నా వారి వాహనాలను లోపల పార్కింగ్‌లో ఉంచుకోకుండా ఇలా ప్రధాన రోడ్డు పైనే వాహానాలను నిలిపి వేసి ట్రాఫిక్‌కు అంతరాయం కల్పించడం ఎంతవరకు సమంజసం అంటూ ప్రజలు, వాహనదారులు ప్రశ్నిస్తున్నారు. ఇక పాదచారులు కూడా నడిచేందుకు వీలు కూడా ఉండటం లేదని సమీప బస్తీలైన ఓల్డ్‌కస్టమ్స్ బస్తీ, వడ్డెరబస్తీ, బ్రాహ్మణవాడీ, మాతాజీనగర్, శ్యాంలాల్ బిల్డింగ్ బస్తీల వాసులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు ఈ ప్రాంతంలో ట్రాఫిక్ జాం కాకుండా చూడాలని ప్రజలు, వాహనదారులు కోరుతున్నారు.

## పి.వి.నరసింహారావు సాహిత్య ప్రత్యేక పునాస సంచికావిష్కరణ



పునాస ప్రత్యేక సంచికను ఆవిష్కరిస్తున్న బుర్రా వెంకటేశం, బాలాచారి, సుదర్శన్‌లు

**రవీంద్రభారతి, జూన్ 10 ప్రభాతవార్త :**

భారతదేశ పూర్వ ప్రధానమంత్రి, ప్రముఖ సాహితీవేత్త పి.వి.నరసింహారావుకు భారతరత్న పురస్కారం ఇచ్చిన సందర్భంగా తెలంగాణ సాహిత్య అకాడమీ పి.వి.నరసింహారావు సాహిత్యంపై ప్రత్యేకంగా వెలువరించిన పునాస ఏప్రిల్-జూన్ 2024 సాహిత్య సంచికను తెలంగాణ విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం సోమవారం మధ్యాహ్నం ఆవిష్కరించారు. ఈ మేరకు రవీంద్రభారతి ప్రాంగణంలోని కళాభవన్‌లోని తెలంగాణ సాహిత్య అకాడమీ కార్యాలయంలో అకాడమీ కార్యదర్శి డా. నామోజు బాలాచారి, పునాస సంపాదకుడు డా. రాపోలు సుదర్శన్ తదిర సాహిత్యవేత్తలతో కలిసి ఆవిష్కరించి ప్రసంగించారు.

## వాహనాలు జాగ్రత్తగా నడపాలి

### -బేగంపేట టిటిఐ ఏసిపి శంకరరాజు



ఏపీస్టేట్ ఫైనాన్షియల్ కార్పోరేషన్ కార్యాలయంలో ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పిస్తున్న టీటీఐ ఏసీపీ.

**బేగంపేట జూన్ 10,ప్రభాతవార్త**

వానాకాలం ప్రయాణాలలో ప్రమాదాలు పొంచి ఉంటాయని, చిన్న పాటి నిర్లక్ష్యం కూడా పెద్ద ప్రమాదానికి కారణంగా మారుతుందని, అందుకే ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను తప్పకుండా పాటించాలని బేగంపేట టీటీఐ ఏ సీ పీ జి.శంకరరాజు అన్నారు. సోమవారం బేగంపేట ట్రాఫిక్ ట్రయినింగ్ ఇనిసిట్యూట్ ఆధ్వర్యంలో అబిడ్స్‌లోని ఏపీ స్టేట్ ఫైనాన్షియల్ కార్పోరేషన్ సిబ్బందికి రోడ్డు ప్రమాదాలు, నివారణ అనే అంశంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏసీపీ శంకరరాజు మాట్లాడుతూ వర్షాకాలంలో వాహనాలు చాలా జాగ్రత్తగా నడపాలన్నారు. వర్షానికి రోడ్లపై టైర్లు జారిపోయే అవకాశం ఉందన్నారు. అలాగే రోడ్లపై గుంతలు ఉండే ప్రమాదం ఉందని, ముందు వెళుతున్న వాహనాన్ని కూడా గమనిస్తూ నిదానంగా ప్రయాణించాలన్నారు. అతి వేగం ఎప్పుడూ మంచిది కాదన్నారు. వర్షం కురుస్తున్న సమయంలో కార్లకు ఉండే వైఫర్లు పనిచేసేలా చూసుకోవాలన్నారు. కొన్ని ప్రాంతాల్లో ప్రయివేటు బస్సులు రాంగ్‌రూట్లో ప్రయాణిస్తూ ఇతర వాహనదారులకు ఇబ్బందులు కల్గిస్తున్నారని, ఇదే సమయంలో ప్రమాదాలు కూడా చోటు చేసుకుంటున్నాయన్నారు. ఇలాంటి వాహనాల వల్ల ఆయా జంక్షన్లలో ట్రాఫిక్ జాం అయ్యే అవకాశాలు కూడా ఉంటాయన్నారు. ఈ సందర్భంగా వారు వెలిబుచ్చిన సందేహాలకు ఏ సీ పీ సమాధానాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 150మంది ఫైనాన్షియల్ కార్పోరేషన్ సిబ్బంది ఏపీఎస్ఎఫ్‌సీ తెలంగాణా డివిజన్ ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ ఎమ్.శ్రీనివాస్, జనరల్ మేనేజర్ పద్మాకర్ రావు, ట్రాఫిక్ ఎస్సై పాండు రంగరాజు, పీసీ అయాన్, హెచ్ జి శ్రీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కిషన్ రెడ్డిని కలిసిన బిజెపి నాయకులు

**యూసుఫ్‌గూడ, జూన్ 10, ప్రభాతవార్త**



కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిని కలిసిన జూబ్లీహిల్స్ నియోజకవర్గం బిజెపి నాయకులు.

దేశ ప్రధాని నరేంద్ర మోడీ చేసిన అభివృద్ధిని చూసి ప్రజలు మరోసారి తమకు ఓట్లు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించారని వారం దరికి ఎప్పటికి రుణపడి ఉంటానని కేంద్ర మంతి కిషన్‌రెడ్డి అన్నారు. సోమవారం జూబ్లీహిల్స్ నియోజకవర్గం బీజేపీ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే లంకల దీపక్‌రెడ్డి ఆధ్వర్యంలో తరలివెళ్లి కిషన్‌రెడ్డిని కలిశారు. ఆయనకు రెండోసారి కేంద్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేయడంతో ఆయనను ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సికింద్రాబాద్ పార్లమెంటరీ పరిధిలోని జూబ్లీహిల్స్ నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి పరిచేందుకు తమ వంతు కృషి చేస్తానని అన్నారు. తన గెలుపుకు కృషి చేసిన ప్రతి ఒక్కరిని తాను స్వయంగా కలుస్తానని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా బీజేపి అధ్యక్షులు గౌతమ్‌రావు, జూబ్లీహిల్స్ నియోజకవర్గంఅసెంబ్లీ కన్వీనర్ కుంభాల గంగరాజు, అట్లూరి రామకృష్ణ, ప్రేమ్‌కుమార్, పాల్గొన్నారు.

### కంటోన్మెంట్‌లో పెండింగ్ సమస్యలు తక్షణమే పరిష్కరించాలి : శ్రీగణేష్



కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్‌ను అభినందిస్తున్న బోర్డు సిఈఓ మధుకర్ నాయక్ తదితరులు

**కంటోన్మెంట్, జూన్ 10 ప్రభాతవార్త:** కంటోన్మెంట్ బోర్డు పరిధిలోని వివిధ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలను త్వరిత గతిన పరిష్కరించాలని ఎమ్మెల్యే ఎన్.శ్రీగణేష్, బోర్డు సిఈఓ మధుకర్ నాయక్‌కు సూచించారు. సోమవారం సిఈఓను మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. రసూల్‌పురా, బోయిన్‌పల్లి రమన్నకుంట చెరువు, వెస్ట్ మారేడ్‌పల్లి నాలాల సమస్యలను పరిష్కరించి నాలా పూడికతీత పనులను పూర్తి చేయాలని సిఈఓ దృష్టికి తెచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సంకి రవిందర్, దేవుడు, తేజ్‌పాల్, సదానంద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### జిహెచ్‌ఎంసి ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి : శంకరన్న



జోనల్ కమీషనర్‌తో బేటీ అయిన బిఎం.ఈయు.శంకర్ ప్రకాశ్ తదితరులు

**అడ్డగుట్ట, జూన్ 10 ప్రభాతవార్త:** జిహెచ్‌ఎంసిలో పనిచేస్తున్న 4వ తరగతి ఉద్యోగుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ బిఎం.ఈయు. గుర్తుంపు పొందన యూనియన్ అధ్యక్షులు శంకరన్న, ప్రధాన కార్యదర్శి అస్రప్ అలీ, జోనల్ అధ్యక్షులు ప్రకాశ్‌లు సోమవారం సికింద్రాబాద్ జోనల్ కమీషనర్‌జ రవి కిరణ్‌తో సమావేశమై ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు వాటిని వెంటనే పరిష్కరించాలని ఆయన దృష్టికి తెచ్చారు. పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు వారికి రావాల్సిన బకాయిలను వెంచనే చెల్లించాలని, ఇంక్రుమెటల్‌లు సకాలంలో చెల్లించాలని ఆయన దృష్టికి తెచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నేతలు నరి స ంగ్ రావ్, జహింగీర్ తదితరులు పాల్గొన్నారు.

### బిసి సంక్షేమ సంఘాల అభివృద్ధికి ప్రజాప్రతినిధులు అండగా నిలవాలి

**యూసుఫ్‌గూడ, జూన్ 10, ప్రభాతవార్త**

బస్తీల సంక్షేమ సంఘాలు అభివృద్ధికి, ప్రజా ప్రతినిధులకు, అధికారులకు వారధిగా నిలవాలని హైదరాబాద్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు, జూబ్లిహిల్స్ శాసన సభ్యులు మాగంటిగోపినాధ్ అన్నారు. సోమవారం ఎర్రగడ్డ డివిజన్ పరిధిలోని హైమావతి నగర్ బస్తీలో జరిగిన సంక్షేమ సంఘం ఎన్నికల్లో కె.బాలు 54ఓట్ల మెజారిటీతో తన ప్రత్యర్ధి అయిన సురేష్ గౌడ్‌పై విజయం సాధించారు. ఈసందరర్భంగా శాసన సభ్యులు మాగంటిగోపినాధ్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. అందుకు ఆయన వారిని ప్రత్యేకంగా అభినందించారు. ఈకార్యక్రమంలో డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు డి.సంజీవ, యాదగిరి, నర్సింగరావు, దస్తగిరి, చంద్రశేఖర్, నర్సింహ, తదితరులు పాల్గొన్నారు.

## నాంపల్లిలో బిజెపి శ్రేణులు సంబురాలు



నాంపల్లి బిజెపి కార్యాలయంలో సంబురాలలో పాల్గొన్న బిజెపి నాయకులు,అభిమానులు

**అఫ్జల్‌గంజ్, జూన్ 10 ప్రభాతవార్త:** దేశ ప్రధానమంత్రిగా నరేంద్రమోడి మూడవ సారి ప్రమాణస్వీకారణం చేసిన సందర్భంగా నాంపల్లిలోని తెలంగాణ బిజెపి రాష్ట్ర కార్యాలయం వద్ద బిజెపి నాయకులు, కార్యకర్తలు అభిమానులు సంబురాలు చేసుకున్నారు, మాజీశాసనసభ్యులు ప్రేమ్‌సింగ్ రాథోడ్, రాష్ట్ర కార్యాలయ ఇన్‌చార్జ్ డి.గోపాల్‌జీలు టపాసులు కాల్చి, మిఠాయిలు పంచిపెట్టారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ దేశానికి ప్రధానమంత్రిగా నరేంద్రమోడి ప్రమాణస్వీకారం చేయడం పట్ల భారతీయులకు గొప్ప వరమన్నారు. ఈకార్యక్రమంలో బిజెపి నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

### తాగిన మైకంలో పోలీస్ వాహనంపైకి రాయి లేపిన యువకుడు

**చార్మినార్, జూన్ 10 ప్రభాతవార్త :** తాగిన మైకంలో ఓ యువకుడు పోలీసులపై దాడికి ప్రయత్నించిన సంఘటన మొగల్‌పుర పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. హుస్సే నీఆలంకు చెందిన ముప్పై ఐదు సంవత్సరాల వయస్సు గల ఓ యువకుడు ఆదివారం రాత్రి తాగి చార్మినార్ బస్టాండ్ రహదారిలో ఉన్నాడు. అదే సమయంలో చార్మినార్ బస్టాండ్ రహదారిపై పెట్రోలింగ్ చేస్తున్న మొగల్‌పుర పోలీస్ స్టేషన్‌కు చెందిన పోలీస్ వాహనం వద్దకు ఆ యువకుడు వచ్చాడు. వాహనంలో ఉన్న పోలీసుల పైకి రాయి లేపి కొట్టేందుకు యువకుడు ప్రయత్నించాడు. ఆ సమయంలో యువకుడు తాగిన మైకంలో ఉన్నాడని పోలీసులు తెలిపారు. ఈ కేసును మొగల్‌పుర పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## రౌడీ షీటర్లకు యావజ్జీవ కారాగార శిక్ష

**చార్మినార్, జూన్ 10 ప్రభాతవార్త :** ఓ వ్యక్తిని హత్య చేసిన కేసులో పాతబస్తీకి చెందిన ముగ్గురు రౌడీషీటర్లకు నాంపల్లి మెట్రో పాలిటన్ కోర్టు యావ జీవ కారాగార శిక్షతో పాటు 25 వేల రూపాయలు జరిమానా విధించిందని బహదూర్‌పుర పోలీసులు వెల్లడించారు. బహదూర్‌పుర పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఆర్.రఘునాద్ కథనం ప్రకారం.. రంనాస్‌పుర ప్రాంతానికి చెందిన మన్సూర్‌ను జూపార్కు ఎదురుగా ఉన్న ప్రాంతంలో 2017వ సంవత్సరం జనవరి నెల 28వ తేదీన రంనాస్‌పుర ప్రాంతానికి చెందిన రౌడీ షీటర్లు అయిన షేక్ ఖాలీద్ (40), మహ్మద్ అన్వర్ అలియాస్ అన్ను (35), మహ్మద్ మనావర్ అలీ అలియాస్ బబ్బు (30)లు కలిసి హత్య చేశారు. అప్పటి ఇన్‌స్పెక్టర్ హరీష్ కౌశిక్ పర్యవేక్షణలో పోలీసులు కేసుకు సంబంధించిన సాక్ష్యాలను నాంపల్లి మెట్రో పాలిటన్ కోర్టులో ప్రవేశ పెట్టారు. కాగా నాంపల్లి మెట్రో పాలిటన్ సెషన్స్ జడ్జి బి.సురేష్ మంగళవారం మన్సూర్‌ను హత్య చేసిన కేసులో ముగ్గురు రౌడీ షీటర్లకు యావజీవ కారాగార శిక్ష విధించారని బహదూర్‌పుర పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ రఘునాద్ తెలిపారు.

### ప్రగతి నగర్ చెరువులో గుర్తు తెలియని మృతదేహం లభ్యం

**కెపిహెచ్‌బి కాలనీ, జూన్ 10, ప్రభాతవార్త :**

గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన కెపిహెచ్‌బి కాలనీ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు కథనం ప్రకారం కెపిహెచ్‌బి పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రగతి నగర్ చెరువులో ఓ వ్యక్తి మృతదేహన్ని స్థానికులు గుర్తించారు. ఈ మేరకు స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు మృతదేహన్ని వెలికి తీసి చూడగా అతనికి సంబంధించిన ఆనవాలు ఏమీ లేకపోవడంతో ఆ వ్యక్తి ఎవరనేది తెలియకుండా ఉందన్నారు. గుర్తు తెలియని మృతుడి వయసు 25 నుండి 30 సంవత్సరాలు ఉండవచ్చని పోలీసులు భావిస్తున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.

### పోలీసు కానిస్టేబుల్ అభ్యర్థులను వెంటనే ట్రైనింగ్‌కు పంపాలి

**-బిసి యువజన నిరుద్యోగ సంఘ అధ్యక్షుడు నీలం వెంకటేష్**



డిజిపి కార్యాలయం వద్ద ధర్నాచేస్తున్న నీలం వెంకటేష్, పోలీసు అభ్యర్థులు

**నాంపల్లి, జూన్ 9 ప్రభాతవార్త :** 2022పిసి పోలీసు కానిస్టేబుల్ అభ్యర్థులను వెంటనే ట్రైనింగ్‌కు పంపాలని బిసి యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, నిరుద్యోగ సంఘం అధ్యక్షుడు నీలం వెంకటేష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం ఆ అభ్యర్థులను వెంటపెట్టుకొని స్థానిక డిజిపి కార్యాలయంలో ట్రైనింగ్ ఐజి అభిలాషబిస్త్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. చాలామంది అభ్యర్థులు ఇళ్లు విడిచి బైట తలదాచుకొంటూ మానసిక వేదనకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా ఐజి స్పందిస్తూ ఏఆర్31 సివిల్34 మొత్తం 65మందిని ట్రైనింగ్ పంపుటకు స్థలంలేక ఆర్పిఎస్ గ్రౌండ్ అద్దెకు తీసుకోవడానికి మాట్లాడినట్లు, అయితే అభ్యర్థులను ట్రైనింగ్‌కు పంపడానికి 60 నుండి 80 లక్షల బడ్జెట్ విడుదల చేస్తే 15రోజుల్లో ట్రైనింగ్‌కు పంపడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ప్రభుత్వం వెంటనే తగిన బడ్జెట్‌ను విడుదలచేసి అభ్యర్థులను వెంటనే ట్రైనింగ్‌కు పంపి 65 మంది కుటుంబాలలో సంతోషాన్ని నింపాలని నీలం వెంకటేష్ ముఖ్యమంత్రి ఎను మున రేవంత్‌రెడ్డిని కోరారు. అంతేకాకుండా కొంతమంది అభ్యర్థుల బోనఫైడ్, ఎస్బీ ఇష్యూ ఉన్న వారి కేసులు కూడా వెంటనే పరిష్కరించాలని ఈ సందర్భంగా విజ్ఞప్తిచేశారు.

## ట్యాంక్ బండ్ వద్ద భారీగా ట్రాఫిక్ జామ్

### -కూడలిలో లేని పోలీసులు

### -ఆగ్రహం వ్యక్తం చేసిన వాహనదారులు

**హైదరాబాద్, జూన్ 10, ప్రభాతవార్త:** ట్యాంక్ బండ్ ప్రాంతంలో సోమవారం సాయంత్రం భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. రాణీ గంజ్ వైపు గానీ, లిబర్టీ వైపు గానీ సుమారు గంట సేపటి నుంచి ఒక్క వాహనం కూడా కదిలే పరిస్థితి లేకుండా పోయింది. ఆ సమయంలో రోడ్డు కూడలిలో ట్రాఫిక్ పోలీసులు లేకపోవడంతో వాహనదారులు తెలుగు తల్లి ఫ్లైఓవర్ కింద మూడు ప్రక్కల నుంచీ ముందుకు రావడంతో ట్రాఫిక్ జామ్ సంభవించి గ్రిడ్‌లాక్ అయ్యింది. దాంతో ఎటూ పోలేని పరిస్థితిలో ట్రాఫిక్‌లో ఉన్న సామాన్యులు ట్రాఫిక్ పోలీసులు లేకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ట్యాంక్ బండ్‌కు వచ్చే అన్ని దారులూ ట్రాఫిక్ జామ్‌తో గంట పాటు స్థంబించిపోవడంతో మండిపడుతున్నారు.

### బిజెపి హయాంలోనే దేశం అన్ని రంగాలలో అభివృద్ధి



కేంద్రమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన బండి సంజయ్ కుమార్‌ను కలిసిన పాతబస్తీ బిజెపి నాయకులు

**చార్మినార్, జూన్ 10 ప్రభాతవార్త :** కేంద్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన బిజెపి ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ కుమార్‌ను రాష్ట్ర యువ మోర్చ అధికార ప్రతినిధి ఏ.శివచంద్ర గిరి, బిజెపి భాగ్యనగర్ జిల్లా ఉపాధ్యక్షులు పొన్న వెంకట రమణతో పాటు పాతబస్తీకి చెందిన పలువురు బిజెపి నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర యువమోర్చ అధికార ప్రతినిధి శివ చంద్రగిరి మాట్లాడుతూ బిజెపి హయాంలోనే దేశం అన్ని రంగాలలోను ఎంతగానో అభివృద్ధి సాధించిందని తెలిపారు. పాతబస్తీకి చెందిన పలువురు బిజెపి నాయకులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

### దారిద్ర్యరేఖకు దిగువనున్న ప్రజలకు కార్పొరేట్ వైద్య చికిత్సలు అందించాలి : స్పీకర్ ప్రసాద్‌కుమార్



కార్యక్రమంలో పాల్గొన్న స్పీకర్ ప్రసాద్‌కుమార్ తదితరులు

**హైదరాబాద్, జూన్ 10 ప్రభాతవార్త:**

దారిద్ర్యరేఖకు దిగువనున్న ప్రజలకు కార్పొరేట్ వైద్య చికిత్సలు అందించాలని రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ కోరారు. ఇండో జపనీస్ సీటీఓ క్లబ్ 10వ సమ్మిట్ వ్యవస్థాపకులు, కేర్ హాస్పిటల్ కార్డియాలజిస్ట్ అధిపతి (హెచ్‌డ్) డాక్టర్ సూర్యప్రకాశ్‌రావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సదస్సుకు స్పీకర్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించి ప్రసంగించారు. సాంప్రదాయ శస్త్ర చికిత్సలకు సురక్షితమైన, ప్రభావవంతమైన ప్రత్యామ్నాయాన్ని ఈ చికిత్సల ద్వారా అందించవచ్చన్నారు. ఇటువంటి చికిత్సలు నగరంలోని పలు ఆసుపత్రులలో అందుబాటులో ఉన్నాయని, దేశంలోనే ప్రాచుర్యం పొందిన ఆసుపత్రులు నగరంలో ఉన్నాయన్నారు. వైద్యులతో పాటు రాష్ట్రంలో పలు కార్పొరేట్ ఆసుపత్రుల్లో నాణ్యమైన వైద్యసేవలు అందుబాటులో ఉన్నాయని వివరించారు. వీటిని గ్రామీణ ప్రాంత అన్నివర్గాల ప్రజలకు అందుబాటులో ఉండాలని నిర్వాహకులను కోరారు. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు హర్కర్ వేణుగోపాలరావు మాట్లాడుతూ ఇలాంటి సదస్సులు మరిన్ని నిర్వహించి యువ వైద్యులకు ప్రత్యేక అంవాల్లో సంపూర్ణ అవగాహన కల్పించాలని విజ్ఞప్తిచేశారు. రాష్ట్ర ప్రభుత్వం అన్నివిధాల అండదండలు అందిస్తుందని అన్నారు.

## సమస్యల పరిష్కారానికే ప్రజావాణి

### -ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి

### -డిసి రవి కుమార్



**అత్తాపూర్ జూన్10,ప్రభాతవార్త :**

ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని రాజేంద్రనగర్ సర్కిల్ జిహెచ్‌ఎంసి డిప్యూటి కమిషనర్ రవి కుమార్ పేర్కొన్నారు. సోమవారం రాజేంద్రనగర్‌లోని జిహెచ్‌ఎంసి కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటి కమిషనర్ ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా డిసి రవి కుమార్ మాట్లాడుతూ...ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రాజేంద్రనగర్ పరిది లో ఎక్కడైన సమస్యలు ఉంటే తక్షణమే తమ దృష్టికితీసుకురావాలన్నారు. ప్రజావాణిలో ప్రజ సమస్యల పరిష్కరమే లక్ష్యంగా పని చేయడం జరుగుతందని అన్నారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో రెండు ఫీర్యాదులను అందుకోవడం జరిగిందని వాటి పరిష్కారానికి చోరవ చూపుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిహెచ్‌ఎంసి అధికారులు, ఫిర్యాదుదారులు పాల్గొన్నారు.

